క్లుప్తంగా

ఘనంగా వేసవి విరామ బైబిల్ పాఠశాల



బహుమతి ప్రదానోత్సవంలో చిన్నారులు

నెల్లూరు(బృందావనం): బాప్టిస్టు చర్చి డొనీ హాల్ వార్షిక వేసవి విరామ బైబిల్ పాఠశాల (వీబీఎస్)ను ఘనంగా నిర్వహించారు. వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న ఆ చర్చిలో సోమవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో రెవరెండ్ కె.శ్యామ్‌సన్‌కుమార్, కార్యదర్శి గుర్రం అరుణ్ కుమార్ మాట్లాడారు. తరగతుల వారీగా చిన్నారులకు బంగారు వాక్యాలు, పాటలు నేర్పించామన్నారు. సండే స్కూల్ సూపరింటెండెంట్ కె.నివేదిత వీబీఎస్ నివేదికను అందించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన స్కిట్‌లు, కొరియోగ్రఫీ, పాటలు, వాక్యాలు అలరించాయి. కార్యక్రమంలో వేసవి విరామ బైబిల్ స్కూల్ టీచర్లు, సంఘ కార్యవర్గ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ఎన్నికల ప్రచారంలో నేహారెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కోరారు. నగరంలోని 53 డివిజన్‌లో ఆ డివిజన్ ఇన్‌చార్జి ముండేది వెంకటరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు రాణా ప్రమోద్‌రెడ్డితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, నగర ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. అలాగే 16వ డివిజన్‌లో కార్పొరేటర్ వి.శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నేతలతో కలిసి విజయసాయిరెడ్డి సతీమణి సునందరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు అభివృద్ధికి విజయసాయిరెడ్డి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో ప్రతులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మారెడ్డి, నాగసుబ్బారెడ్డి, ఆవుల విజయ్, సహదేవ్‌తాజ్, శశిరెడ్డి మోహన్‌కృష్ణారెడ్డి, జయరాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, మొయిళ్ల గౌరి, కర్తం జ్యోతి, శశికళారెడ్డి, మాధవివర్మ, పిల్లా సుజాత, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో అస్తమాకు చెక్



నెల్లూరు(అర్బన్): తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అస్తమా(ఉబ్బసం) వ్యాధిని నియంత్రించవచ్చని ఎనెల్ స్పెషాలిటీ ఆస్పత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ గౌరీనాథ్ తెలిపారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన సోమవారం మాగుంట లేఅవుట్‌లోని ఎనెల్ ఆస్పత్రిలో మాట్లాడారు. కాలుష్యం, పిల్లులు, కుక్కలు, పక్షులు పెంచడం ద్వారా, ఇతర పారిశ్రామిక వ్యర్థాలను పీల్చడం ద్వారా ఆస్తమా రోగులు ఎక్కువవుతున్నారన్నారు. కొంతమందికి తల్లిదండ్రులలో ఎవరికైనా ఆస్తమా ఉంటే పిల్లలకు ఆ జబ్బు వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఇలాంటి లక్షణాలుండే వారు పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, ఆస్తమా పరీక్షలు చేయించుకోవడం ద్వారా జబ్బును నిర్ధారించుకుని డాక్టర్ల పర్యవేక్షణలో మందులు వాడితే ఆ జబ్బును నియంత్రించవచ్చన్నారు.

'కేతా' సేవలు అభినందనీయం



కేతా సుబ్బారావును సన్మానిస్తున్న డాక్టర్ పీఎల్‌రావు, నారాయణరెడ్డి తదితరులు

నెల్లూరు(బృందావనం): కళారంగానికి, సమాజానికి కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు అందించిన సేవలు అభినందనీయమని ప్రముఖ డాక్టర్ పీఎల్ రావు తెలిపారు. అభినయ ఆర్ట్స్ దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పురమందిరంలో ఆదివారం రాత్రి ఆ సంస్థ అధినేత దర్శకుడు, నటుడు, రచయిత సీఆర్ రాఘవ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. తన సేవలను గుర్తించి అభినందనలతో సత్కరించిన నిర్వాహకులకు కేతా సుబ్బారావు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు, సంస్థలకు చెందిన నిర్వాహకులు తుంగా నారాయణరెడ్డి, నక్కా మస్తాన్‌రావు, దగ్గుపాటి రాధాకృష్ణ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో విడుదల

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నెల్లూరు జిల్లాకు సంబంధించిన మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు సోమవారం విడుదల చేశారు. నగరంలోని డీఆర్ ఉత్తమ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రాజేష్‌లిలోధియా, శివాజీరావు మోఘే, డీసీసీ అధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ఆపించిన దుర్మార్గుడు చంద్రబాబు



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి



పాల్గొన్న ప్రజలు, మహిళలు

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛన్ లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ల ద్వారా ఇంటి వద్దనే అందిస్తున్న పింఛన్‌ను అడ్డుకున్న దుర్మార్గుడు చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి దుయ్యబట్టారు. వలంటీర్ వ్యవస్థను అడ్డుకొని కోర్టులో కేసులు వేసి మరీ అవ్వాతాతలకు పింఛన్ అందకుండా చేశారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ బుజబుజ నెల్లూరులో సోమవారం ఆదాల రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందించారని తెలిపారు. బుజబుజ నెల్లూరు ప్రాంతంలో అత్యధిక శాతం అభివృద్ధి పనులు తన హయాంలోనే జరిగాయని, ఆ విషయం స్థానిక ప్రజలకు కూడా తెలుసునని పేర్కొన్నారు. తాను 9 నెలల సమయంలో రూరల్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించినట్లు తెలిపారు. మిగిలిన కార్యక్రమాలను కూడా ఎన్నికల అనంతరం పూర్తి చేసి రూరల్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి చేసే వ్యక్తి కావాలా..? రౌడీయిజంతో దౌర్జన్యాలు, అరాచకాలు చేసే వ్యక్తి కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవీ రామిరెడ్డి, డివిజన్ ఇన్‌చార్జి షేక్ నవాబ్‌జాన్, డివిజన్ పరిశీలకుడు ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, నాయకులు స్వర్ణా వెంకయ్య బద్దేపూడి రవీంద్ర, శ్రీహరియాదవ్, యేజేష్, అజీజ్, మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి, షేక్ ఖాదర్‌బాషా, షేక్ అమీర్జాన్, దాసరి లావణ్య, ఉదయగిరి నరసింహులుగౌడ్, సుధాకర్‌రెడ్డి, లంక రామశివారెడ్డి, సీహెచ్ హరిబాబుయాదవ్, ఏసునాయుడు, హయత్‌బాబా, వైవీ హరీష్‌రెడ్డి, మూరెం ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ధ్యేయం



మాట్లాడుతున్న మొయిళ్ల గౌరి

నెల్లూరు(బారకాసు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగించారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ పరిధిలోని నెల్లూరు రూరల్‌కు చెందిన పలు ప్రాంతాల్లో ఆమె మహిళలతో సమావేశమై మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకొస్తారని, ఓట్ల కోసం నోటికొచ్చిన హామీలు ఇచ్చి ఎన్నికల అనంతరం మాట తప్పడం ఆయన నైజమని దుయ్యబట్టారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రానున్న ఐదేళ్లలో మరింత అభివృద్ధి



ఎన్నికల ప్రచారం చేస్తున్న నేహారెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో మరింత సంక్షేమం, అభివృద్ధి చేసి చూపిస్తుందని ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి తెలిపారు. నగరంలోని 39వ డివిజన్‌లో పార్టీ డివిజన్ ఇన్‌చార్జి మాణిక్యాల సునీల్, జంగం కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టో రూపొందించారని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో హామీలను తప్పక నెరవేరుస్తారని తెలిపారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, నెల్లూరు నగర ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గౌరి, కమలేష్, రోహిత్, పద్మావతి, అనసూయమ్మ, విజయమ్మ, సనిత, మొయిళ్ల గౌరి, కర్తం జ్యోతి, శశికళారెడ్డి, మాధవివర్మ, పిల్లా సుజాత, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఆదాల గెలుపు ఖాయం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నెల్లూరు సిటీ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నెల్లూరు రూరల్‌లో ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి రూరల్ ప్రజలు ఇప్పటికే ఆదాల గెలుపును ఖాయం చేశారని ఆ పార్టీ నాయకుడు స్వర్ణ వెంకయ్య అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సౌత్‌మోపూరు ఎస్సీకాలనీల్లో సోమవారం ఆదాల గెలుపు కోసం స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటును వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డికి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నవరం మల్లన్న, వెంకటేష్, శ్రీనివాసులు, ఆంజనేయులు, తిరుపతయ్య, రమణయ్య బెల్లంకొండ వెంకయ్య, ఆనంద్, శ్రీనివాసులు, పాలకీర్తి రవి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

నెల్లూరు (క్రైమ్): ఎన్నికల్లో అక్రమ మద్యానికి అడుకట్టవేసేందుకు పోలీసు, సెబ్ అధికారులు తనిఖీలు విస్తృతం చేశారు. సోమవారం అల్లూరులో 17, వింజమూరులో 12, వరికుంటపాడులో 12, సెబ్ అధికారులు ఇతర రాష్ట్రాలకు చెందిన 192, మన రాష్ట్రానికి చెందిన 162 మొత్తంగా 395 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసులు నమోదు చేశారు. వరికుంటపాడులో 1100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

చలివేంద్రం ధ్వంసం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొందరు యువకులు ధ్వంసం చేశారు. నగరంలోని 54వ డివిజన్ జనార్దన్‌రెడ్డి కాలనీలో రమేష్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు రెండు రోజుల క్రితం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం కొందరు యువకులు చలివేంద్రంలో ఉన్న మంచినీటి కుండలను, చలివేంద్రాన్ని ధ్వంసం చేశారు. అడ్డుకున్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై దాడి చేశారు. ఈ మేరకు బాధితుడు నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

టీడీపీ నుంచి ఆగని వలసలు



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. నగరంలోని 13వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో ఆ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 25 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. చిల్డ్రన్స్‌పార్కు రోడ్డులోని చంద్రశేఖర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి చంద్రశేఖర్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, రమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ



ఎన్నికల ప్రచారంలో ఆదాల హిమబిందు తదితరులు

నెల్లూరు సిటీ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని ఆదాల కుమార్తె హిమబిందు అన్నారు. వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన కుమార్తె హిమబిందు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాటంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, రఘురామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, క్లస్టర్ అధ్యక్షుడు ముడియాల రామిరెడ్డి, గున్నం చంద్రమౌళి, రాధయ్య, సాంబయ్య, వెంకటేష్, రాజేష్, మణి తదితరులతోపాటు ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, కొండ్రెడ్డి భరత్‌కుమార్, లక్ష్మీ సునంద, వేలూరు శ్రీధర్‌రెడ్డి, హరితరెడ్డి, భార్గవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం



బ్యాలెట్ నమూనాతో ప్రచారం చేస్తున్న నాయకులు

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20వ డివిజన్‌లో డివిజన్ ఇన్‌చార్జి రావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బ్యాలెట్ ఈవీఎం నమూనాతో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం వనంతోపు, అరుంధతీయవాడ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోతురాజు రమాదేవీ, రాజారెడ్డి, నాగేశ్వరరెడ్డి, హరిరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రకాష్, చిన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



డీకేడబ్ల్యూ కళాశాలలో విద్యుత్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఈ విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలను ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం వస్తే సంబంధిత విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి, పలువురు విద్యుత్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రశాంతంగా రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కమిషనర్ శర్మద తదితరులు

నెల్లూరు(బారకాసు): సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు రెండో రోజు సోమవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని అదనపు కమిషనర్ శర్మద ఏఆర్‌ఓ దేవీకుమారి సోమవారం పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులు అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కాగా రెండో రోజు మొత్తం 976 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి. ఇప్పటి వరకు 73.91 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదైనట్లు ఆర్వో వికాస్‌మర్మత్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఇనాయతుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ



కాలువలో పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎంహెచ్‌ఓ వెంకటరమణ

నెల్లూరు(బారకాసు): పర్యావరణ పరిరక్షణకై నిర్దేశించిన మోతాదులో ఉన్న ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను వినియోగించాలని, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా కాలువల్లో పూడికతీత పనులను స్పెషల్ డ్రైవ్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. పనుల పరిశీలనలో భాగంగా స్థానిక 8వ డివిజన్ తడికలబజార్, అరుంధతీయవాడ ప్రాంతాలలో జరుగుతున్న పనులను సోమవారం డాక్టర్ వెంకటరమణ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో ప్రతిరోజూ నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు నిర్వహిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మోతాదు కలిగిన ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్ట వ్యతిరేకమైన చర్యలు అని తెలిపారు. ప్రజలంతా బాధ్యతగా జౌళి, నార, గుడ్డ సంచులను తమ వెంట ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని సూచించారు.

పెద్దాస్పత్రిలో అన్నదానం



అన్నదానం చేస్తున్న అసోసియేషన్ నాయకులు

నెల్లూరు(అర్బన్): వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ అసోసియేషన్ సభ్యుడు ఉమామహేశ్వరరెడ్డి తన మనవరాలు హన్వికరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. సోమవారం దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి(పెద్దాస్పత్రి)లో ఉన్న సత్యసాయి సేవా ట్రస్ట్ ద్వారా రోగుల సహాయకులు 300 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యదర్శి స్వర్ణ, నాయకులు రమేష్‌బాబు, రవిచంద్ర, రాఘవేంద్రషెట్టి, సుబ్బరామిరెడ్డి, నారాయణరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్‌లో 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మినీబైపాస్ రోడ్డులోని ఆదాల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఆదాల కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో 33వ డివిజన్ నేతాజీనగర్‌లోని ముత్యాలమ్మ దేవస్థానం ఆర్గనైజర్లు ముత్తు, చిరంజీవి, కదిరేష్, కిరణ్, మల్లి, ప్రశాంత్ తదితరులతోపాటు వారి మిత్రబృందం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవీ రామిరెడ్డి, 33వ డివిజన్ ఇన్‌చార్జి బెజవాడ మేఘనాథ్‌సింగ్, అలగర ప్రభాకర్, అశోక్‌దాస్, గాలి మోషే తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రయోజనం

- ఎండీ ఖలీల్‌అహ్మద్



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఖలీల్‌అహ్మద్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చాయని వైఎస్సార్‌సీపీ నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్‌అహ్మద్ అన్నారు. నగరంలోని 45వ డివిజన్ కర్బాలమిట్ట, రామ్మూర్తినగర్, శ్రీనివాసఅగ్రహారం, వేదంవారిఅగ్రహారం, 9వ డివిజన్ పుల్లమ్మసత్రం, కుసుమహరిజనవాడ, నవాబుపేటసెంటర్, 7వ డివిజన్ లక్ష్మీపురం, వీవర్స్‌కాలనీ, అరుణాచలంవీధి, 46వ డివిజన్ బృందావనం, నక్కలోళ్ల సెంటర్, కొత్తహాల్‌సెంటర్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా విజయసాయిరెడ్డిని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖలీల్‌అహ్మద్ అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముదిరెడ్డి వేదవతి, కిన్నెర ప్రేమ్‌కుమార్, వేలూరు మహేష్, 9వ డివిజన్ ఇన్‌చార్జి వంగాల శ్రీనివాసులురెడ్డి, కిన్నెర ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో రంగారెడ్డి తదితరులు

నెల్లూరు సిటీ: రూరల్ నియోజకవర్గంలోని 22వ డివిజన్ నుంచి 100 కుటుంబాలు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డాక్టర్ పెళ్లకూరు చంద్రకిరణ్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మినీబైపాస్ రోడ్డులోని ఆదాల కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కుండువాలు కప్పి ఆహ్వానించారు. 22వ డివిజన్‌లోని జనశక్తినగర్‌కు చెందిన 100 కుటుంబాలు గ్రానైట్స్ అండ్ టైల్స్ మేస్త్రి షేక్ బషీర్ ఆధ్వర్యంలో షేక్ నాయబ్, షేక్ ఖాజా షఫీ, షేక్ షంషుద్దీన్, మున్వర్‌బాషా, షేక్ వహీదుల్లా తదితరులు వారి మిత్రబృందంతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదాల గెలుపునకు తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.